'ముప్పన్నెల' రెపరెపలు

వాడవాడలా రిపబ్లిక్ డే వేడుకలు

భద్రాద్రి జిల్లావ్యాప్తంగా శుక్రవారం ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన కూడళ్లలో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లాకేంద్రం కొత్తగూడెం పట్టణంలో జరిగిన వేడుకలో కలెక్టర్ ప్రియాంక ఆల జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఎస్పీ రోహిత్‌రాజుతో కలిసి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు ఉత్తమ ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులకు పురస్కారాలు, ప్రశంసాపత్రాలు అందించారు. వేడుకలో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, జారే ఆదినారాయణ, అదనపు కలెక్టర్ రాంబాబు పాల్గొన్నారు. – నమస్తే నెట్‌వర్క్

కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న సింగరేణి సీఎండీ బలరాంనాయక్

గ్రంథాలయంలో జాతీయజెండా ఎగురవేసిన అదనపు కలెక్టర్ మధుసూదన్‌రాజు

పాల్వంచలోని మున్సిపల్ కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేస్తున్న కమిషనర్ స్వామి

పాల్వంచ రూరల్ : తహసీల్దార్ కార్యాలయంలో పాల్గొన్న పోలీస్, రెవెన్యూ అధికారులు

కొత్తగూడెం అర్బన్ : జాతీయజెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి

రామవరం : జయశంకర్ గ్రౌండ్‌లో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఏరియా జీఎం శాలెంరాజు

భద్రాచలం: ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ పరితోశ్ పంకజ్

మహిళా సంఘాలకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్, ఎస్పీ

మణుగూరు: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయజెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

అశ్వారావుపేట టౌన్: వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

టేకులపల్లి: జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

అన్నపురెడ్డిపల్లి : జాతీయ నాయకుల వేషధారణల్లో రాజాపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు

భద్రాచలం: జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న భద్రాచలం ప్రత్యేక జైలు అధికారి ఉపేందర్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
ఉద్యోగ అవకాశాలు
★ మా సంస్థ నందు JOB చేయుటకు, 10th, Inter, డిగ్రి ఆపై చదివే స్థోమత లేని నిరుద్యోగ యువతీయువకులు కావలెను. Age:18-24లోపు ముఖ్యగమనిక నో ఫీ, రూం ఫ్రీ, సంప్ర||8143293596.
NLG-310749
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కూరగాయల మార్కెట్ ప్రారంభం

కూరగాయల మార్కెట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కొత్తగూడెం అర్బన్, జనవరి 26: పట్టణంలోని రైతు బజార్‌లో మార్కెట్ సముదాయాన్ని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు శుక్రవారం ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతా లక్ష్మి, కమిషనర్ రఘు, టీపీవో ప్రభాకర్, ఏఈ రాము, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రామయ్యకు సర్వాంగ స్వర్ణ కవచాలంకరణ

రామయ్యకు కల్యాణం జరిపిస్తున్న అర్చకుడు

భద్రాచలం, జనవరి 26: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ. 5కోట్లతో తయారు చేయించిన సర్వాంగ స్వర్ణ కవచాలను అర్చకులు ధరింపజేశారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం చేశారు. కల్యాణంలో పాల్గొన్న భక్తులకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

ఎకరాకు రూ.8 లక్షల నష్టపరిహారం చెల్లించాలి

అశ్వారావుపేట, జనవరి 26: వెంకమ్మ చెరువు కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన తమకు 2013 చట్ట ప్రకారం ఎకరాకు రూ.8 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని బాధిత రైతులు ఇరిగేషన్ ఈఈ సురేశ్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని మల్లాయిగూడెంలో ఈఈ శుక్రవారం ఆయన భూనిర్వాసితులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. భూసేకరణ సమయంలో నిర్ణయించిన ఎకరాకు రూ.1.35 లక్షలు చొప్పున 72 ఎకరాలకు రూ.76 లక్షలు మంజూరయ్యాయన్నారు. రైతులు అంగీకరిస్తే వెంటనే చెల్లిస్తామని చెప్పారు. ఈ పరిహారం తీసుకునేందుకు రైతులు అంగీకరించలేదు. రైతులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేసి అందిస్తే ఉన్నతాధికారులకు పంపించి అదనపు నిధులు మంజూరుకు కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. డీఈఈ ఎల్ కృష్ణ, ఏఈ కే కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తెల్లంకు సన్మానం

భద్రాచలం, జనవరి 26: ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావును పట్టణ ప్రముఖులు గాదె మాధవరెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి సత్కరించి, అభినందించారు.

బస్టాండ్‌ను అందంగా తీర్చిదిద్దుతా: ఎమ్మెల్యే జారె

చంద్రుగొండ, జనవరి 26: చంద్రుగొండ బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను తీర్చి, అందంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. శుక్రవారం బస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించారు. బస్టాండ్‌లో పెరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కలను గమనించి, డీపీవో రమాకాంత్‌తో ఫోన్లో మాట్లాడారు. బస్టాండ్‌లో లోపించిన పారిశుధ్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. స్పందించిన డీపీవో తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చాడు. కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటేశ్వరరావుతో ఫోన్లో మాట్లాడి బస్టాండ్‌ను శుభ్రంగా ఉంచాలని ఆదేశించాడు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ బానోత్ పార్వతి, నాయకులు మాలోత్ భోజ్యానాయక్, కొదుమూరి దయాకర్‌రావు, సారేపల్లి శేఖర్, ఉప్పతల ఏడుకొండలు, దారం గోవిందరెడ్డి, ఇస్లావత్ రుక్మిణి, విజయలక్ష్మి, బొర్రా సురేశ్ ఉన్నారు.

వలస ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలి

ములకలపల్లి, జనవరి 26: చత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఏళ్ల తరబడి నివాసముంటున్న ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలని సామాజిక కార్యకర్త పీ క్రాంతి ప్రభుత్వాలను కోరారు. శుక్రవారం తోగ్గూడెం వలస ఆదివాసీ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్ల నుంచి ఇక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారని, పోడు వ్యవసాయం చేస్తున్నారని నేటికీ వీరికి అటవీ హక్కుల పోడు పట్టాలు అందలేదన్నారు. వీరిని స్థానికులుగా గుర్తించి షెడ్యూల్ తెగలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సోయం బాబూరావు, మడివి రాము, ఈసం విజయరావు, బషీర్ పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులకు రూ.1.13 కోట్లు

అశ్వారావుపేట, జనవరి 26: నియోజకవర్గ వ్యాప్తంగా వరదలకు దెబ్బతిన్న ఆర్‌అండ్‌బీ రోడ్ల మరమ్మత్తులకు రూ.1.13 కోట్ల ఎఫ్‌డీఆర్ (ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్) నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దమ్మపేట నుంచి పాల్వంచ రోడ్డు (ఆర్లపెంట చెక్‌పోస్ట్ నుంచి ములకలపల్లి) వరకు రూ.18 లక్షలు, నాగుపల్లి – నాచారం రోడ్డుకు రూ.4 లక్షలు, అన్నపురెడ్డిపల్లి–మాదారం రోడ్డుకు రూ.16 లక్షలు, సీతారాంపురం–దురదపాడు రోడ్డుకు రూ.4 లక్షలు, మల్కారం–రాచూరిపల్లి రోడ్డుకు రూ.5 లక్షలు, చలమప్పగూడెం–గణేశ్‌పాడు రోడ్డుకు రూ.4.30 లక్షలు, నాచారం–రాళ్లబంజర్ చప్టాకు రూ.48 లక్షలు, అబ్బుగూడెం–రాజాపురం రోడ్డు చప్టాకు రూ.13.75 లక్షలు మంజూరయ్యాయన్నారు. దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, చంద్రుగొండ మండలాల్లో ఎనిమిది రోడ్లు మరమ్మతులకు నిధులు మంజూరు కాగా ఇప్పటికే 6 పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి అయిందన్నారు. మరో రెండు పనులకు త్వరలోనే టెండర్లు పూర్తి అవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

పెద్దమ్మతల్లికి పంచామృతాభిషేకం

పాల్వంచ రూరల్, జనవరి 26 : మండలంలోని పెద్దమ్మతల్లి దేవాలయంలో అమ్మవారికి శుక్రవారం అర్చకులు పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆలయం ఎదురుగా ఉన్న అమ్మవారి జన్మస్థలం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆమెకు ఇష్టమైన పసుపు, కుంకుమ, గాజులు, ఒడి బియ్యం సమర్పించారు. ఆలయంలోని మూల విరాట్‌కు పంచామృతాభిషేకం, పంచహారతులు, నివేదన, నీరాజన మంత్ర పుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

పంచాయతీ కార్యాలయాలు ప్రారంభం

పాల్వంచ రూరల్, జనవరి 26: మండలంలోని మందెరికలపాడు, కొత్త సూరారం, రంగాపురం పంచాయతీ నూతన కార్యాలయ భవనాలను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శుక్రవారం ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు బరపటి వాసు, కొత్వాల శ్రీనివాసరావు, రమేష్, రవీందర్, మాలోత్ హరి, అధికారులు సత్యనారాయణ, అప్పారావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

'పది' విద్యార్థుల అల్పాహారానికి సాయం

పాల్వంచ రూరల్, జనవరి 26: మండలంలోని జగన్నాథపురం ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం అల్పాహారం కోసం స్థానికులైన షణ్ముఖాచారి రూ.5 వేలు, గంధం నర్సింహారావు రూ.2 వేలను శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు రామ్మూర్తికి అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిత, ఉప సర్పంచ్ పాటి భద్రం పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో కిరాణషాపు దగ్ధం

ఆళ్లపల్లి, జనవరి 26: విద్యుదాఘాతంతో కిరాణాషాపు దగ్ధమైన ఘటన ఆళ్లపల్లిలో చోటుచేసుకున్నది. బాధితుడు నరెడ్ల ప్రవీణ్ తెలిపిన వివరాల ప్రకారం...ప్రతి రోజులాగానే గురువారం రాత్రి షాపు మూసి ఇంటికెళ్లాడు. అర్ధరాత్రి షాపు నుంచి దట్టమైన పొగలు, మంటలు రావడంతో గమనించిన స్థానికులు మంటలు అదుపు చేసినా అప్పటికే 80శాతం కాలిపోయింది. షాపులోని రెండు ఫ్రిడ్జ్‌లు, బీరువా, జిరాక్స్ మిషన్, ఇతర సామన్లు కాలిపోయాయి. మొత్తం రూ. 8 లక్షల వరకు ఆస్తి నష్టం విలువ ఉంటుందని రెవెన్యూ, పోలీసులు పేర్కొన్నారు. షాపును విద్యుత్ శాఖ ఏఈ పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్సై రతీష్ కేసు నయోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కరకగూడెం, జనవరి 26: మండలంలోని బంగారుగూడెం గ్రామంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి శుక్రవారం చికిత్సపొందుతూ మృతి చెందాడు. గ్రామానికి చెందిన బంగారు లక్ష్మీనారాయణ (55) కిరాణా సరుకులకు వెళ్లి కాలినడకన ఇంటికి తిరిగి వెళ్తుండగా వెనుక నుంచి ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో తలకు తీవ్రగాయమైంది. అతనిని కరకగూడెంలో ప్రథమ చికిత్స అనంతరం ఖమ్మం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో మృతి చెందాడు. మృతుడికి భార్య పుష్పావతి, ఇద్దరు కుమారులు ఉన్నారు.

జాతీయ నాయకుల చిత్రపటాల పంపిణీ

ములకలపల్లి, జనవరి 26: గణతంత్ర దినోత్సవం సందర్భంగా కస్తూరి ఫౌండేషన్ సహకారంతో అందించిన స్వాతంత్ర సమరయోధులు, జాతీయ నాయకుల చిత్రపటాలను ములకలపల్లి శిశుమందిర్ పాఠశాలలో శుక్రవారం అందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మెహరామణి, బత్తుల అంజి, బండి కొమరయ్య, శెనగపాటి సీతారాములు, శెనగపాటి రవి, తిరుపతిరెడ్డి, తాండ్ర ప్రభాకర్‌రావు, హెచ్ఎం జగన్, సాయి, సన్ని, ఆదిత్య పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616